# గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

◆ ప్రతిగ్రామంలో క్రీడాప్రాంగణం ఏర్పాటు ◆ జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి ◆ కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు, బతుకమ్మ చీరలు పంపిణీ



రాజాపూర్‌లో స్పోర్ట్స్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

రాజా పూర్, అక్టోబర్ 4: దేశంలో ఎక్కడాలేని విధంగా గ్రామీణ ప్రాంతాల క్రీడా కారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామం లోనీ క్రీడా కారుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ అందజేస్తు న్నట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. అనం తరం రాష్ట్ర ప్రభుత్వం మహి ళ కోసం దసరా కానుకగా అందజే స్తున్న బతుకమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడారంగంలో నేడు తెలం గాణ దేశంలో నాలుగో స్థానంలో నిలవడం గర్వకార ణ మన్నారు. రాష్ట్రానికి పతకాలను సాధించిన తెలం గాణ బిడ్డలకు ప్రోత్సాహం అందిస్తున్నార న్నారు. క్రీడా కారు లకు ఉద్యోగాల కోటాలో రెండుశాతం కేటా యిించ డంతో క్రీడా కారులకు మేలు జరుగుతుందన్నారు.

### మహిళా సంక్షేమానికి పెద్దపీట

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న దన్నారు. మహిళలు బతుకమ్మ పండుగ సంతో షగా జరుపుకో వాలని ఆడబిడ్డలకు పుట్టింటి సారె అందిస్తుం దన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సుశీల, వైస్ఎంపీపీ మహిపా ల్‌రెడ్డి, సర్పం చుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, డీవైఎస్‌వో శ్రీనివాస్, ఎంపీడీవో లక్ష్మీదేవి, ఏఎంసీ డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పథకాలకు గ్యారెంటీ లేదు..

మిడ్జిల్, అక్టోబర్ 4: తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బుధ వారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద తెలంగాణ గ్రామీణ క్రీడాకిట్లు పంపిణీలో పాల్గొన్ని మాట్లాడారు. 24రకాల సీఎం క్రీడా కిట్లను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి 20 గ్రామాల యువతకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీలో సీఎం పది వికే గ్యారెంటీ లేదు వారి పథకాలకు గ్యారంటి ఎక్కడని ప్రశ్నిం చారు. కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్, జెడ్పీ టీసీ శశిరేఖ, పీఏసీసీఎస్ చైర్మన్ శ్రీనివా స్‌రెడ్డి, తాసీల్దార్ రాజునాయక్, ఎంపీడీవో సాయిలక్ష్మి, నాయకులు తది తరులు ఉన్నారు.

## ఘనంగా మంత్రి సింగిరెడ్డి జన్మదినం



మంత్రి సింగిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 4: అడ్డాకుల మండలం లోనీ పెద్ద మునగల్‌చేడ్, బలీదుపల్లి, కన్మనూరు, చిన్నమునగల్‌చేడ్ గ్రామాల్లో బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి జన్మదిన వేడకను నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లో కేక్‌కట్ చేసి కేక్‌తో పాటు స్వీట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా గ్రామాలాభివృద్ధికి మంత్రి చేసిన కృషిని గుర్తు చేసుకుంటే మరో మారు సింగిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చుకుందామని నిర్ణయిం చుకున్నారు. బలీదుపల్లిలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. అదేవిధంగా ఆయా గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో తర లివెళ్లి మంత్రి సింగిరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతి నిధులు, నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థినికి నగదు ప్రోత్సాహం



నగదును అందజేస్తున్న శ్రీధర్‌గౌడ్

బాలానగర్, అక్టోబర్ 4: మండలంలోని పెద్దరేవల్లికి చెందిన విద్యార్థిని పూజ ఎంబీబీఎస్ సీటు సాధించింది. దీంతో చదువుకోసం మండలం లోని ఉడిత్యాలకు చెందిన సామాజిక వేత్త శ్రీధర్‌గౌడ్ రూ.10వేలు, బీఆర్ఎస్ నాయకుడు గణేశ్‌గౌడ్ రూ.5వేలు బుధవారం విద్యార్థినికి మండల కేంద్రంలో అందజేశారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ వెంక టాచారి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివా సరావు, ప్రధాన కార్య దర్శి చెన్నారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నాగిరెడ్డి, పెద్దరేవల్లి శ్రీధర్‌గౌడ్, మధు తదితరులు ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పర్యటన

బాలా నగర్, అక్టోబర్ 4: మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాప నలు, ప్రారంభోత్సవాలు చేస్తారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీని వాసరావు, వైఎస్ ఎంపీపీ వెంకటాచారి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5:50గం టల వరకు వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారం భోత్స వాలు చేయనున్నట్లు చెప్పారు. మండలం లోనిబీఆర్ఎస్ ప్రజాప్రతిని ధులు, నాయకులు,అధికారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమా లను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మ ణ్‌నాయక్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గోపా ల్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ యాదయ్య, ఎంపీటీసీ ప్రదీప్‌కుమా ర్‌గౌడ్, యాదిగిరి గౌడ్, నాయకులు ఉన్నారు.

## కారెక్కిన కేతిరెడ్డిపల్లి కాంగ్రెస్ సర్పంచ్ రాంరెడ్డి, వందమంది కార్యకర్తలు

బాలా నగర్/జడ్చర్ల, అక్టోబర్ 4: తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నివర్గాలకు స్కీంలతో మేలు చేసిందని, కానీ అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో స్కాంలతో నిండా ముంచిందని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విమర్శిం చారు. మండలం లోనీ కేతిరెడ్డిపల్లి కాంగ్రెస్ సర్పంచ్ రాంరె డ్డితోపాటు 100మంది కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ ఎస్‌లో చేరగా.. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. అంతకుముందు ఎంపీటీసీ ప్రదీప్‌కుమా ర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి కమ్యూనిటీ హాల్ కావాలని కోరగా.. స్పందించిన ఎమ్మెల్యే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే బీఆర్ఎస్ నాయకుడు నాగేందర్ నాయక్ ఆధ్వర్యంలో మండ లం లోనీ చింతకుంటతండా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే జడ్చర్ల మండలంలోని అల్వాన్‌పల్లికి చెందిన 30మంది కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభా కర్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ వెంకటా చారి, ఎంపీటీసీలు అభి మన్యురెడ్డి, ప్రదీప్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీని వా సారావు, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్‌నాయక్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గోపా ల్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నాగిరెడ్డి, బీఆర్ఎస్ ఎస్టీసెల్ మండల ఉపాధ్య క్షుడు రవిజాదవ్, మల్లేశ్, ప్రేమ్‌కుమార్‌యాదవ్, సర్పంచులు, ఎంపీ టీసులు, నాయకులు తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## కురుమ, యాదవుల అభివృద్ధికి కృషి



కనాయపల్లిలో గొర్రెలను పంపిణీ చేస్తున్న నాయకులు

కోయిలకొండ, అక్టోబర్ 4: కురుమ యాదవులు ఆర్థికంగా అభి వృద్ధి చెందాలన్నదే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ విజ యభాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోనీ కానాయ పల్లిలో రాయితీ గొర్రెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ నుంచి మాంసాన్ని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ కురుమ, యాద వులకు రాయితీపై గొర్రెలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించిన గొర్రెలను అమ్ముకో కుండా వాటిని అభి వృద్ధి చేసుకొని లబ్ధిపొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ శశికళా భీంరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ సత్యమ్మ, వైస్ ఎంపీపీ కృష్ణయ్యయాదవ్ నాయకులు గిరిధారి నాగయ్య, శ్రీనివా స్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## బస్వాయిపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు

దేవరకద్ర, అక్టోబర్ 4: మండలంలోని బస్వాయిపల్లిలో వివిధ కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ సుజాత, మండల కోఆప్షన్ సభ్యుడు ఖదీర్ పాషా తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహ కారంతో గ్రామం లోనీ వివిధ కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయ డంతో గ్రామంలో ఎవరైనా అపరిచితులు వస్తే గుర్తిం చేందుకు ఆస్కారం ఉంటుం దన్నారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 7న ఉమ్మడి జట్ల ఎంపిక

మహబూబ్‌నగర్‌టౌన్, అక్టోబర్ 4: అండర్-19 ఉమ్మడి జిల్లా బాల, బాలికల జట్లను 7వతేదీన ఎంపిక చేయనున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పాపిరెడ్డి బుధవారం తెలిపారు. ఉదయం 9గంటలకు గద్వాల జిల్లా కేంద్రంలోని ఇండోర్‌స్టేడియానికి విద్యార్థులు ఇంటర్‌బో ర్డ్, పదో తరగతి మెమోతో హాజరుకావా ల న్నారు. మరింత సమాచారం కోసం 98859 55633 నెంబర్‌ను సంప్రం దిం చాలని కోరారు.

## తండా అభివృద్ధికి కృషి

బాలా నగర్, అక్టోబర్ 4: మండలం లోనీ పెద్దబావి తండా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సర్పం చుల సంఘం మండలాధ్యక్షుడు తిరుపతి నాయక్ తెలి పారు. గురువారం తండాలో తన సొంతనిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తండాలో సంత్ సేవా లాల్ ఆలయం వద్ద సీసీ రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు.

## మంత్రి హరీశ్‌రావు సభకు తరలిన గులాబీదళం

మూసా పేట(అడ్డాకుల)/దేవర కద్ర/భూ త్పూర్, అక్టోబర్ 4: కొత్తకోటకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీర్ హరీశ్‌రావు వస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయడానికి ప్రజలు అధిక సంఖ్యలో తర లిరా వాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. దీంతో బుధవారం అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్, దేవరకద్ర మండలాలకు చెందిన ఆయా గ్రామాల నుంచి ఎమ్మెల్యే ఆలపై ఉన్న గౌరవం, అభిమా నంతోప్రజలు భారీగా తర లివె ళ్లారు. బస్సులు, డీసీఎంలు, కార్లతో పాటు, ఆటోలు తదితర వాహనాల నుంచి పెద్ద సంఖ్యలో తర లివెళ్లారు. అడ్డాకుల, మూసాపేట మండలాల నుంచి ప్రత్యేకంగా భారీ బైక్‌ర్యాలీతో కూడా వెళ్లారు. ఆయా కార్యక్రమాల్లో మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



అడ్డా కుల నుంచి బైక్ ర్యా లీగా వెళ్తున్న యువ కులు



పొన్న కల్ నుంచి తర లివెళ్తున్న నాయ కులు, గ్రామ స్తులు



మూసా పేట ప్రజ లతో పాటు కలిసి వెళ్తున్న జెడ్పీ టీసీ ఇంద్రయ్య సాగర్



మూసాపేట మండలంలోని అచ్చాయిపల్లి నుంచి తరలివెళ్తున్న ప్రజలు



భూత్పూర్ నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



బస్వాయిపల్లి నుంచి తరలివెళ్తున్న కార్యకర్తలు